# లాటరి

## ముసునూరి పేరయ్యశాస్త్రి

రామయ్యగారు వచ్చి పిలిస్తేగానీ ఆయన భార్య పార్వతమ్మగారు వాస్తవంలోకి రాలేదు తీరా వచ్చాక ఆలశ్యంగా వస్తానని చెప్పి వెళ్ళిన ఈ మనిషి యింత అర్జంటుగా ఎందుకు వచ్చాడో ఆవిడకర్థంగావడంలేదు

కాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టు నెమ్మదిగా అడిగి పడక కుర్చీలో మేను వాల్చారాయన బరువుగా కళ్ళు మూసుకొన్నారు చమటతో తడిసిన లాల్చీ వంటినంటుకొని పోయింది

ఇవిగో మంచినీళ్ళు

ఆయన గ్లాసందుకొని గడగడా త్రాగేశారు

ఏదో అడగాలనుకొంటున్న ఆమె మాటలు గొంతుదాటి రావడంలేదు విచారంగా నిస్తేజంగా వున్న భర్త ముఖం చూస్తున్న ఆవిడకు తన ప్రశ్నకు వ్యతిరేకంగానే వస్తుందని ఊహించుకొని- అయినా అణచుకోలేని ఆవిడ ఆతృత ఈ రోజు ఉత్తరం రాలేదా అని అడిగింది

రామయ్యగారు గ్లాసు క్రిందపెడుతూ రాలేదు అనేసి కళ్ళు మూసుకొన్నారు

ఆమె నిరాశపడలేదు

ఎందుకంటే ఆ జవాబు ఆమె ఊహించినదే!

పద్మ వెళ్ళి అప్పుడే పదిరోజులు కావలసి వస్తోంది క్రొత్త కాపురం క్రొత్త మనుషులు క్రొత్త ప్రదేశం ఎలా వుందో దాని కాపురం

ఎన్నో ఆలోచనలు

ఎన్నెన్నో ఊహలు

ఆ వృద్ధ దంపతులకిద్దరే సంతానం ఒకకూతురు ఒక కొడుకు కొడుకు రవి విశాఖపట్నంలో పి హెచ్ డి. చేస్తున్నాడు కూతురు పద్మకి పదిరోజుల క్రితమే పెళ్ళిచేసి పంపించారు పెళ్ళైన రెండ్రోజులకే తలిదండ్రులని అత్తమామలని వదలి తిన్నగా భర్తతో వెళ్ళిపోయింది అందులో దూరాభారం అల్లుడు ప్రదీప్ కలకత్తాలో పని చేస్తున్నాడు అతనెటువంటివాడో అమ్మాయిని సరిగా చూస్తున్నాడో లేదో త్రాగుబోతేమోపేకాట ఆడి అర్ధరాత్రుళ్ళు ఇంటికివచ్చి దాన్ని చంపుకుతింటాడేమో!

ఆడపిల్ల జీవితమో లాటరి

ఆ లాటరీలో గెలుపు ఓటములు ముందుగా ఎవరు చెప్పగలరు! భర్త మంచివాడైతే సంతోషిస్తుంది చెడ్డవాడైతే ఇంతే ప్రాప్తమని సర్దుకుపోతుంది



పద్మ నుంచి ఉత్తరం వస్తుందని అందులో తన భర్త మంచివాడని- ఎంతో ఉన్నతమైన మనస్సు కలవాడనీ- ఏ చెడు అలవాటు లేనివాడని వ్రాస్తుందని-' ఆ ఉత్తరం చూసి తాము తృప్తిపడాలని వారి ఆశ కూతురి వైవాహిక జీవిత ప్రారంభంలో కూతురి నుంచి అటువంటి ఉత్తరమే రావాలని వారు కనిపించిన ప్రతీ దేవుడికి మ్రొక్కుకొంటున్నారు

రోజులు గడుస్తున్నాయి

రామయ్యగారు పోస్టాఫీసుకు రోజూ వెడుతున్నారు నిరాశగా తిరిగి వస్తున్నారు ఏవో ఉత్తరాలు వస్తున్నాయిగానీ కూతురి నుంచి మాత్రం రావటంలేదు క్రొత్తగా కాపురానికి వెళ్ళిన కూతురి నుంచి తను వ్రాసే మొదటి ఉత్తరం కోసం తల్లితండ్రులు ఎదురు చూస్తారనే విషయం దానికి తెలియదాని ఆ దంపతులు వాపోతున్నారు

అందులో ఈ రోజు విన్న వార్త పార్వతమ్మగార్ని మరింత కృంగదీస్తోంది ఆ వార్త గురించే ఆలోచిస్తున్నారావిడ ప్రక్కింటి పిన్నిగారు ప్రొద్దుట వచ్చి పాపం మన రాఘవయ్య మాష్టారి అమ్మాయి మొగుణ్ణి వదిలేసి వచ్చేసిందట అని చెప్పింది

ఏఁ పాపం ?

ఏముందీ మామూలే! ఆ పిల్ల మొగుడు త్రాగుబోతుట ఆ పిల్లను గొడ్డును బాదినట్లు బాదుతాట్ట భరించలేక లేచి చక్కా వచ్చేసిందట

అయ్యో పాపం పెళ్ళైరెండే నెలలైంది

అంతే ఏ జీవితాలో నమ్మా పుణ్యంకొద్ది పురుషుడని అయినా పిల్లల్ని కనగలంగానీ వాళ్ళ



రాతల్నెలా కనగలం

ఆ మాటలే పార్వతమ్మగారి చెవుల్లో గింగుర్లు ఎదుతున్నాయి ఒక్కగా నొక్క కూతురు పద్మ గురించే ఆమె దిగులు ఎంతో గారంగా పెంచారు ఆమె జీవితంలో సుఖపడాలని దేనికి లోటు లేకుండా హాయిగా ఉండాలనీ కష్టమైనా మంచి సంబందం తీసుకువచ్చి చేశారు కుర్రవాడు మంచివాడేనని అందరూ చెప్పారు కానీ తలిదండ్రులకెంతో దూరంగా ఉంటున్న అతని మంచి చెడ్డలు ఇక్కడి వాళ్ళెలా చెప్పగలరు? అసలు వ్యసనాలు ఉండకూడదుగానీ ఉంటే ఆ సంసారాలు సారంలేనివై పోతాయి ఆ ఇంటి గృహిణికి రోజూ ఒక నరకమై పోతుంది

పార్వతీ

ఉలిక్కిపడి చూసారామె ఎదురుగా బర్త రామయ్యగారు ఆయన ముఖం పున్నమినాటి చంద్రునిలా వెలిగిపోతోంది ఆయన చేతిలో ఇన్‌లాండ్ లెటర్ గాలికి రెపరెప లాడుతోంది

ఉత్తరం వచ్చిందా అడిగారామె

ఆ వచ్చింది

ఆమె లేచి నిలబడి కులాసాగా ఉన్నారా' అని అడిగారు తనలోంచి ముంచుకొస్తున్న కంగారును అణచుకొంటూ

రామయ్యగారు వచ్చి నేనూ చదవలేదు ఉత్తరం చదవాలంటే నాకూ ఎదో కంగారుగా ఉంది ఇద్దరం కలసి చదువుకోవచ్చని చించకుండా వచ్చేసాను అన్నారు

ఆమె మరింత కంగారు పడిపోయి ఈ సంగతి మిరు విన్నారా' మన రాఘవయ్యగారి అమ్మాయి మొగుడు మంచివాడు కాదట ఆ పిల్ల మొగుణ్ణి వదలి వచ్చేసిందట అని చెప్పగానే ఆయన వెంటనే ఉత్తరాన్ని చింపి- వేగంగా చదువుకోసాగారు లోపలే' బర్త ముఖంలోని బావాన్ని చూస్తూ కూతురి బవిష్యత్తును అంచనా వేస్తున్నారు పార్వతమ్మగారు రామయ్యగారు పూర్తిగా చదివి పార్వతీ' మన పద్మ చాలా అదృష్టవంతురాలు మన పద్మ లాటరిలో గెలిచింది మనల్లుడు చాలా మంచివాట్ట కనీసం సిగరెట్టు కాల్చదట

అమ్మయ్య కుర్రవాడు మంచివాడని ఎందరు చెప్పినా- ఏదో అనుమానం మనసులో పీకుతూనే ఉండేది ఇప్పుడు హాయిగా ఉంది ఇదిగో ఉత్తరం చదువుకో ముందులేచి అన్నంపెట్టు ఆనందంగా- తృప్తిగా బోజనంచేసి చాలా రోజులైంది పెళ్ళి ముందు పనులకు హడావిడి- పెళ్ళిలో మగపెళ్ళికెక్కడ లోటువస్తుందోనన్న బెంగ పెళ్ళయిన అల్లుడెటువంటివాడోనని కంగారు ఇప్పుడు ఎ చింతాలేదు అని అంటున్న బర్త కళ్ళలోని వెలుగును తృప్తిగా చూస్తూ పార్వతమ్మగారు లేచారు □

## అంకితం

అవార్డుల రాజు సుచిత్రా ఎలక్ట్రానిక్స్ ఎం డి శ్రీ కృష్ణంరాజుగార్కి గౌరవంతో ఈ చిన్న కథా కుసుమం

రచయిత